# RAF SECTOR

## NEWS CLIP

## 09/06/2021

CENTRAL RESERVE POLICE

CENTRAL RESERVE POLICE FORCE
RAPID ACTION FORCE

**TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING**

### Prabha News, Hyderabad(TS)

# కోవిడ్‌కిట్స్ పంపిణీ




బొమ్మరాసిపేటలో కోవిడ్‌కిట్స్ పంపిణీ చేస్తున్న ఆర్‌ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్

శామీర్‌పేట, జూన్ 8 (ప్రభన్యూస్): కరోనా మహమ్మారి బారిన పడి ఇబ్బందులు పడుతున్న బాధితులకు ఆర్‌ఏఎఫ్ సిబ్బంది కోవిడ్ కిట్స్ పంపిణీ చేశారు. కరోనా నేపథ్యంలో కోవిడ్ బాధితులకు తమ వంతు సహకారంగా ఆర్‌ఏఎఫ్ సిబ్బంది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తాము దత్తత తీసుకున్న గ్రామాల్లో పర్యటించి కోవిడ్ బాధితులకు మాస్కులను, మందులను, ఆవిరి పట్టే పరికరాలను పంపిణీ చేస్తున్నారు. మంగళవారం 99 బెటాలియన్ ఆర్‌ఏఎఫ్ అధ్వర్యంలో దత్తత గ్రామం బొమ్మరాసిపేటలో పారిశుధ్య సిబ్బందికి, కోవిడ్ బాధితులకు, అస్థమా రోగులకు సుమారు 100 కుటుంబాలకు కోవిడ్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఎన్‌వి రావు మాట్లాడుతూ ఆర్‌ఏఎఫ్ కమాండెంట్ ఓంప్రకాష్ ఆదేశాల మేరకు 2వ కమాండెంట్ ఆదిత్యమిశ్ర సహకారంతో కోవిడ్ బాధితులకు సేవా కార్యక్రమాలలో భాగంగా వారికి కోవిడ్ కిట్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎం. గీతామహేందర్, ఉపసర్పంచ్ సుజాత, వార్డు సభ్యులు స్రవంతి, గోపాలక్రిష్ణ, విమల, సొసైటీ మాజీ డైరెక్టర్ భిక్షపతిరెడ్డి, కార్యదర్శి వెంకటరమణారెడ్డి, గ్రామస్తులు శ్రీకాంత్‌రెడ్డి, ఏసుదాసు, జంగారెడ్డి, రాము ఆశావర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**4 దత్తత గ్రామాల్లో ఆర్‌ఏఎఫ్ సేవా కార్యక్రమాలు..**

దత్తత తీసుకున్న ఐదు గ్రామాలు బొమ్మరాసిపేట, మజీద్‌పూర్, మల్కాజ్‌గిరి, మల్లగూడ గ్రామాల్లో ఆర్‌ఏఎఫ్ అధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆర్‌ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఎన్‌వి రావు తెలిపారు. ఈ దత్తత గ్రామాలలో 500 మందికి కోవిడ్ కిట్స్‌లను పంపిణీ చెయడం జరిగిందన్నారు. అలాగే దత్తత గ్రామాల్లో ఆరోగ్య కార్యక్రమాలతో పాటు పేదలకు ఉచితంగా విద్యాబోధన పాఠశాలలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వసతులు కల్పించేందుకు ఆర్‌ఏఎఫ్ అధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌వీ రావు పేర్కొన్నారు.




గ్రామంలో పర్యటిస్తున్న ఆర్‌ఏఎఫ్ సిబ్బంది

99 BN RAF DISTRIBUTED CORONA KIT WHICH INCLUDES FACE MASKS, FACE SHIELD, SANITIZER, VAPORIZER, VITAMIN C TABLETS TO THE NEEDY PEOPLE OF THEIR ADOPTED VILLAGES.

## Photos of Deployment/Fam-Ex Of RAF





सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।